అమరుల త్యాగాల ఫలితం.. ప్రత్యేక రాష్ట్రం

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

కుమ్రం భీం ఆసిఫాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటం తర్వాత అంతటి స్ఫూర్తితో సాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఫలితంగా 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందన్నారు. 10 వసంతాలు పూర్తిచేసుకొని 11వ వసంతంలోనికి అడుగుపెడుతున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నో పోరాటాలు, సంఘర్షణలు..

నస్పూర్, జూన్ 2 : ఎన్నో పోరాటాలు, సంఘర్షణలతో సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ అని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. అదనపు కలెక్టర్లు రాహుల్, మోతీలాల్, డీసీపీ అశోక్‌కుమార్, ఆర్డీవో రాములు, ప్రత్యేక ఉప పాలనా అధికారి చంద్రకళ, ఏసీపీ ప్రకాశ్‌తో కలిసి బైపాస్‌రోడ్డులోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆ తర్వాత కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో గాంధీ, అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. జాతీయ జెండాఎగురవేశారు. జిల్లా శాఖల అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

వడదెబ్బతో యువకుడు మృతి

చెన్నూర్ టౌన్, జూన్ 2 : చెన్నూర్ పట్టణం రజకకాలనీకి చెందిన నిమ్మల మహేశ్ (32) శనివారం రాత్రి వడదెబ్బతో మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండురోజులుగా ఎండ తీవ్రత అధికంగా ఉన్నది. కాగా, నిమ్మల మహేశ్ శనివారం ఇంటి నుంచి బయటకు పోయివచ్చాడు. వడదెబ్బ తగలడంతో రాత్రి వాంతులు చేసుకొని, మృతిచెందాడు.

ముగిసిన సమ్మర్ క్యాంపు

నస్పూర్, జూన్ 2 : మైత్రి యోగా ప్రకృతి చికిత్స కేంద్రంలో నెల రోజుల నుంచి నడుస్తున్న క్రియేటివ్ కిడ్స్ సమ్మర్ క్యాంప్ ఆదివారంతో ముగిసినట్లు నిర్వాహకులు డాక్టర్ సుకుమార్, డాక్టర్ సమీర తెలిపారు. అనుభవం గల శిక్షకులతో నృత్యం, శ్లోకాలు, పాటలు, యోగాసనాలు, ధ్యానం, కరాటే, సంగీతం నేర్పించినటుల తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-327724-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

హాజీపూర్ : టీఎన్జీవో కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న జిల్లా అధ్యక్షుడు శ్రీహరి

కౌటాల : తహసీల్ కార్యాలయంలో..

తాండూర్: ఎంపీడీవో కార్యాలయం వద్ద..

కోటపల్లి : పోలీస్‌స్టేషన్‌లో..

చెన్నూర్ : మున్సిపల్ కార్యాలయంలో..

ఘనంగా ఆవిర్భావ వేడుకలు

మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, గ్రామాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాలు ఎగురవేసి, గీతాలాపన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.

మంచిర్యాలటౌన్, జూన్ 2 : మంచిర్యాలలోని అమరవీరుల స్తూపం వద్ద కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ బీ రాహుల్, డీసీపీ అశోక్‌కుమార్, ఆర్డీవో రాములు, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మంచిర్యాల, జైపూర్ ఏసీపీలు ప్రకాశ్, వెంకటేశ్వర్లు.., మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఉప్పలయ్య, జిల్లా కోర్టులో జడ్జి బోయ శ్రీనివాస్, సీఎఫ్ కార్యాలయంలో సీఎఫ్ శాంతారాం, డీసీపీ కార్యాలయంలో డీసీపీ అశోక్ కుమార్.., బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేశ్, నాయకులు శ్రీరాముల మల్లేశ్, తాజొద్దీన్, సుంకరి రమేశ్, శ్రీపతి శ్రీనివాస్, కర్రు శంకర్, ఎర్రం తిరుపతి, పడాల శ్రీనివాస్, సాగి వెంకటేశ్వరరావు, గరిగంటి కొమురయ్య, జూపాక సుధీర్, పల్లె భూమేశ్, మంతెన గట్టయ్య, తూండ్ల సాగర్, కాల్వల వెంకటసాయి, కార్ల తిరుపతి, ఒడ్నాల రవీందర్, ఈర్ల సంతోష్, ఖలీల్, తంగళ్లపల్లి బాపు, పెరుమాల్ల జనార్దన్, అడ్లకొండ రవిగౌడ్.., కాంగ్రెస్ ఆధ్వర్యంలో మున్సిపల్

మందమర్రి : మున్సిపల్ కార్యాలయంలో..

మాజీ చైర్‌పర్సన్ వసుంధర, పట్టణాధ్యక్షుడు పూదరి తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్‌లో..

హాజీపూర్, జూన్ 2 : హాజీపూర్ ఎంపీపీ, తహసీల్ కార్యాలయాల్లో ఎంపీపీ మందపెల్లి స్వర్ణలత, తహసీల్దార్ సతీశ్‌కుమార్, ఎంపీడీవో మధుసూదన్, డిప్యూటీ తహసీల్దార్ హరిత.., , జడ్పీ కార్యాలయంలో చైర్మన్ భాగ్యలక్ష్మి, జడ్పీ సీఈవో గణపతి, కార్యాలయ పరిపాలనాధికారులు సత్యనారాయణ, బాలకిషన్ రావు, శ్రీనివాస్, సిబ్బంది.., టీఎన్జీవో కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోషియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఫారెస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పొన్న మల్లయ్య, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, , గుడిపేట బెటాలియన్‌లో కమాండెంట్ జమీల్‌బాష, వైద్యులు సంతోష్ సింగ్, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

జన్నారంలో..

జన్నారం, జూన్ 2 : జన్నారంలో తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఎంఈవో విజయ్‌కుమార్, ఎస్ఐ రాజవర్ధన్, ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, రియాజొద్దీన్, మధుసూదన్

జన్నారం : తహసీల్ కార్యాలయంలో..

రావు, ముత్యం రాజన్న, భీమనేని రాజన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, జూన్ 2 : కాసిపేటలో వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, తహసీల్దార్ భోజన్న, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, అక్కెపల్లి లక్ష్మి, మేరుగు పద్మ, చంద్రమౌళి, పర్వతి మల్లేశ్, భీంరావు, మాజీ సర్పంచ్ ఆడె బాదు, కో-ఆప్షన్ సిరాజ్‌ఖాన్, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి,

కెరమెరి : తహసీల్ కార్యాలయం వద్ద..

మోటూరి వేణు, పీఏసీఎస్ చైర్మన్ నీలా రాంచందర్, ఏవో దేవులపల్లి వందన, మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్, సోమగూడెం మాజీ సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్, ఎంపీటీసీ చుంచు మల్లమ్మ, నాయకులు మాడ గోపాల్, ఉస్కమల్ల వివేక్, అశ్విన్, బీఆర్‌ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు మచ్చ అశోక్ పటేల్, నాయకులు కైలాస్, రహెమాన్, దండవేణి చందు, జాడ వేణు, మచ్చ ఆనంద్, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, చింతల భీమయ్య, వెల్డి శ్రావణ్, మైసయ్య, రెడ్డి కనకయ్య పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జూన్ 2 : కోటపల్లిలో ఎంపీపీ మంత్రి సురేఖ, సీఐ సుధాకర్, రవీంద్రనాథ్, సత్యనారాయణ, అటవీ శాఖ రేంజర్ రవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, కేజీబీవీ ఎస్‌వో హరిత, ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం లావణ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అంజన్‌కుమార్, ఏవో మహేందర్, పీఏసీఎస్ చైర్మన్ సాంబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జైపూర్‌లో..

జైపూర్ : ఎంపీడీవో కార్యాలయంలో..

జైపూర్, జూన్ 2 : జైపూర్‌లో ఎంపీపీ గోదారి రమాదేవి, తహసీల్దార్ వనజారెడ్డి, వ్యవసాయాధికారి మార్క్ గ్లాడ్‌సన్, మహిళా సమాఖ్య ఏపీఎం రాజ్‌కుమార్, ఏసీపీ వెంకటేశ్వర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బల్మూరి అరవిందరావు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, జూన్ 2 : చెన్నూర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, కమిషనర్ గంగాధర్, కౌన్సిలర్లు, సిబ్బంది, నాయకులు, కుల సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

చెన్నూర్ టౌన్, జూన్ 2 : చెన్నూర్ పట్టణంలో సీఐ రవీందర్, ఎస్ఐ శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, జూన్ 2 : మందమర్రి పట్టణంలో ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో గణపతి, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జే రవీందర్, జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఓదెలు, మందమర్రి ఏరియా జీఎం మనోహర్, ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, పీఎం శ్యాంసుందర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, జూన్ 2 : వేమనపల్లిలో మండల పరిషత్

ఉపాధ్యక్షుడు ఆత్రం గణపతి, తహసీల్దార్ రమేశ్, ఎస్ఐ శ్యామ్ పటేల్, ఎంపీవో శ్రీపతి బాపురావు, వైస్ ఎంపీపీ గణపతి, ఎంపీటీసీ సంతోష్‌కుమార్, జాహెద్ అలీ, పీవో సత్యప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, టైపిస్ట్ లచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, జూన్ 2 : క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్ పర్సన్ జంగం కళ, కమిషనర్ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య, అలుగుల శ్రీలత సత్తయ్య, రేవెల్లి ఓదెలు, జిలకర మహేశ్, కో-ఆప్షన్ సభ్యుడు

రామకృష్ణాపూర్ : మున్సిపల్ కార్యాలయంలో..

ఎండీ యాకూబ్ అలీ, రెవెన్యూ అధికారి కృష్ణప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్‌లో..

సీసీసీ నస్పూర్, జూన్ 2 : సీసీసీ నస్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, కమిషనర్ చిట్యాల సతీశ్, సీఐ ఆకుల అశోక్, ఎస్ఐ రవికుమార్, శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి, గుర్తింపు సంఘం ఏరియా కార్యదర్శి బాజీసైదా, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఏరియా నాయకులు పెట్టం లక్ష్మణ్, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బండి రమేశ్, పానుగంటి సత్తయ్య, గోదావరి కాలనీ షిర్కె చౌరస్తాలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేని శంకర్, కాంగ్రెస్ నాయకుడు బండారి సుధాకర్ పాల్గొన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, జూన్ 2 : దండేపల్లిలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాసన గొట్టు లింగన్న, ఎస్ఐ భూమేశ్, గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఏవో అంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట : పోలీస్‌స్టేషన్‌లో..

లక్షెట్టిపేట, జూన్ 2 : లక్షెట్టిపేటలో తహసీల్దార్ రాఘవేంద్రరావు, జడ్జి అర్పితమారంరెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్, మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, ప్రభుత్వ దవాఖాన వైద్యుడు శ్రీనివాస్, ఐసీడీఎస్ సీడీపీవో రేశ్మ, ఎస్ఆర్వో ప్రదీప్ రాథోడ్, వ్యవసాయ శాఖ ఏవో ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ అన్నం మంగ, బీజేపీ పట్టణాధ్యక్షుడు హరిగోపాల్‌రావు, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఆరీఫ్ పాల్గొన్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, జూన్ 2 : కన్నెపల్లిలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీపీ సృజన, ఏవో శ్రీకాంత్, ఎస్ఐ గంగా

మంచిర్యాల టౌన్ : అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రాం, ఐకేపీ ఏపీఎం అశోక్.., భీమిని మండలంలో ఎస్ఐ విజయ్‌కుమార్, ఎంపీపీ రాజేశ్వరి, తహసీల్దార్ బికర్ణదాస్, ఐకేపీ ఏపీఎం ప్రకాశ్‌గౌడ్ పాల్గొన్నారు.

భీమారంలో..

భీమారం, జూన్ 2 : జడ్పీ సెకండరీ పాఠశాల 2007-08 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు కేక్ కట్ చేశారు. తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో రాధారాథోడ్, సిబ్బంది ఉన్నారు.

నెన్నెలలో..

నెన్నెల, జూన్ 2 : నెన్నెలలో తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎంపీపీ రమాదేవి, ఎస్ఐ ప్రసాద్, రేంజర్ గోవింద్ సింగ్, పీహెచ్‌సీ డాక్టర్ లక్ష్మణ్, ఏడీఏ ఇంతియాజ్, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ప్రకాశ్‌రావ్, ఏఈవో రాంచందర్, పీఏసీఎస్ సీవో రాజేశ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సాగర్‌గౌడ్, కాంగ్రెస్, బీజేపీ అధ్యక్షులు మల్లేశ్, శైలేందర్ సింగ్ పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, జూన్ 2 : తాండూర్‌లో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, ఎంఈవో ప్రభాకర్, సీఐ కే కుమారస్వామి, ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర్, ఏవో కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో..

వాంకిడి : పీఏఎంసీలో చైర్మన్ జాబోరే పెంటయ్య

వాంకిడి, జూన్ 2 : వాంకిడిలో పీఏఎంసీ చైర్మన్ జాబోరే, మండల వ్యవసాయ అధికారి మిలింద్ కుమార్, సంఘం వైస్ చైర్మన్ కోట్నాక నేపాజీ, సంఘం డైరెక్టర్లు చాప్లే సీతారాం, దేనబోయిన గొల్ల, మహాత్మే దిగంబర్, యువ నాయకులు దుర్గం ప్రశాంత్, కొండ రవి, సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన, జూన్ 2 : రెబ్బెనలో తహసీల్దార్ జ్యోత్స్న, బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, సీఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్, ఎంఈవో వెంకటేశ్వరస్వామి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ అజ్మీరా బాబురావు, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సన్మానం.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, జైలు జీవితం గడిపిన ఉద్యమకారులు అజ్మీరా బాబురావు, బోగే ఉపేందర్, వినోద్‌జైస్వాల్, దుర్గం రవీందర్, తోట లక్ష్మణ్, సొగాల వామన్‌ను గోలేటిలో గోలేటి వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించినట్లు సభ్యులు వసీం, మోయిజ్, హుస్సేన్ తెలిపారు.

కెరమెరిలో..

కెరమెరి, జూన్ 2 : కెరమెరిలో తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, ఎంపీపీ పెందోర్ మోతీరాం, ఎస్ఐ విజయ్, విద్యుత్ శాఖ ఏఈ మందపెల్లి శ్రీనివాస్, జడ్పీ

టీసీ సెడ్మాకి దుర్పతాబాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబూల్ కలాం, సూపరింటెండెంట్ సుధాకర్, ఏవో గోపికాంత్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ ప్రసాద్, ఏపీఎం జగదీశ్వర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కౌటాలలో ..

కౌటాల, జూన్ 2 : కౌటాలలో కార్యదర్శి సాయికృష్ణ, వైద్యాధికారి శ్రీకాంత్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, ఐకేపీ ఏపీఎం ముక్తేశ్వర్, ఎస్ఐ మధూకర్, ఎంపీవో రాజేశ్, ఏడీఈ రాజేశ్వర్, ఎంపీపీ విశ్వనాథ్, తహసీల్దార్ పుష్పలత, పాఠశాలల హెచ్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, కౌటాల ఎంపీటీసీ బసార్కర్ శిరీష, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లిలో..

చింతలమానేపల్లి, జూన్ 2 : చింతలమనేపల్లిలో తహసీల్దార్ నాగరాజ్‌గౌడ్, ఎంపీడీవో కోట ప్రసాద్, ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఎస్ఐ నరేశ్, ప్రజా ప్రతినిధులు, అటవీశాఖ అధికారులు, పోలీస్ స్బిబంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దహెగాంలో..

దహెగాం : ఎంపీడీవో కార్యాలయంలో..

దహెగాం, జూన్ 2 : దహెగాంలో ఎంపీపీ కంబగౌని సులోచన, తహసీల్దార్ కవిత, ఎస్ఐ రాజు, ఎమ్మార్సీ ఎంఐఎస్ రాజేశ్, పీఏసీఎస్ చైర్మన్ కొండ్ర తిరుపతిగౌడ్, విద్యుత్ శాఖ ఏఈ రవీందర్, జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు, కార్యదర్శి ప్రణీత్‌బాబు, వైద్యాధికారి అశ్విని, పశు వైద్యాధికారి శ్రావణ్, కేజీబీవీ ఎస్వో రె జ్వాన, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తోగయ్య, బీజేపీ నాయకులు కొండ్ర ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

పెంచికల్ పేట్‌లో..

పెంచికల్ పేట్, జూన్ 2 : పెంచికల్‌పేట్‌లో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐ కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు, బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు, ప్రత్యేక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సిర్పూర్(టీ)లో..

సిర్పూర్(టీ), జూన్ 2 : సిర్పూర్(టీ) మండలంలో జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అజయ్ ఉల్లం, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ, ఎస్ఐ దీకొండ రమేశ్, వ్యవసాయ శాఖ ఏవో మధులత, సిర్పూర్(టీ)మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీటీసీలు సుహేల్ అహ్మద్, తుకారాం, మంగీలాల్, అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్ : తహసీల్ కార్యాలయంలో..

బెజ్జూర్, జూన్ 2 : బెజ్జూర్‌లో తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీపీ రోజా రమణి, రేంజ్ అధికారి దయాకర్, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జైనూర్‌లో..

జైనూర్, జూన్ 2 : జైనూర్‌లో వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, తహసీల్దార్ తిరుపతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఐసీడీఎస్ సీడీపీవో ఇందిరా, పంచాయతీ ఈవో శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం చైర్మన్ కడప హనుపటేల్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అబ్దుల్ ముఖి పాల్గొన్నారు.

కాసిపేట : ఎంపీడీవో కార్యాలయం వద్ద..

చింతలమానేపల్లి : జీపీ కార్యాలయంలో..

పెంచికల్‌పేట్ : తహసీల్ కార్యాలయంలో..

చెన్నూర్ టౌన్ : పోలీస్ స్టేషన్‌లో..

నెన్నెల : తహసీల్ కార్యాలయంలో..

హైదరాబాద్‌లో వేడుకలకు తరలిన నాయకులు

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో నస్పూర్‌కు చెందిన నాయకులు

సీసీసీ నస్పూర్, జూన్ 2 : బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నస్పూర్ మున్సిపాలిటీకి చెందిన నాయకులు తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ నస్పూర్ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్‌కుమార్, ఉపాధ్యక్షుడు నౌండ్ల సంతోష్‌చారి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, జబీన్‌హైమద్, యూత్ పట్టణ ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కందుల ప్రశాంత్, శేఖర్ హాజరయ్యారు. తెలంగాణ భవన్‌లో మంచిర్యాల జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ ఉద్యమకారుల ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేయగా, వాటిని గుర్తు చేసుకుంటూ గత ఉద్యమ పోరాటాలను నెమరువేసుకున్నట్లు నాయకులు తెలిపారు. పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగం తమలో ఎంతో స్ఫూర్తి నింపిందని, ఆయన సూచించిన విధంగా పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు.

పోడుభూముల జోలికొస్తే ఊరుకోం

ఆసిఫాబాద్‌టౌన్, జూన్ 2 : జిల్లాలోని పోడు భూముల జోలికొస్తే అటవీ శాఖ అధికారులను ఎక్కడికక్కడ బంధిస్తామని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అటవీ అధికారుల వేధింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు పోడు రైతులకు అండగా ఉంటామని చెప్పి, ఇప్పుడు అదే రైతులపై దాడులు చేయిస్తున్నదని మండిపడ్డారు. అటవీ అధికారులు తమ అత్యుత్సాహం ఆపకపోతే జిల్లాలో తిరగనియ్యబోమని హెచ్చరించారు. ఈ

మాట్లాడుతున్న సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు

సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, నాయకులు కొలిపాక కిరణ్, ప్రసాద్‌గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ

రామకృష్ణాపూర్, జూన్ 2: రామకృష్ణాపూర్‌లోని ఆల్ఫోన్సా కాన్వెంట్ హైస్కూల్‌లో సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆదివారం బాల్క, జీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజారమేశ్ విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు టీ షర్ట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, ఆర్నె సతీశ్, సురేందర్, చంద్రమౌళి, జీఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు హరీశ్, పొన్నం, సరిగమల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

కాసిపేట, జూన్ 2 : సోమగూడెం భరత్ కాలనీకి చెందిన కానిస్టేబుల్ గుజ్జుల రాజేందర్-రజిత దంపతుల కూతురు గుజ్జుల సిరి కుందన ఇంటర్ బైపీసీలో అత్యధిక మార్కులతో రాష్ట్రస్థాయి మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కాసిపేట మండలం దేవాపూర్‌కు చెందిన బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నేత గొంది వెంకటరమణ, దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ అధ్యక్షుడు గొంది లక్ష్మి ప్రసన్న దంపతులు విద్యార్థిని ఇంటికి వెళ్లి, ఘనంగా సన్మానించారు. రూ.10,116 ప్రోత్సాహక బహుమతిని అందించారు.

సిరి కుందనను సన్మానిస్తున్న గొంది వెంకటరమణ దంపతులు